# బీఆర్ఎస్‌కు ఓటు.. అభివృద్ధికి తోడ్పాటు..

- ఖమ్మం నుంచి నన్ను హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించండి
- నిర్మల్ హృదయ్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి అజయ్
- మంత్రికి ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల మద్దతు
- 18వ డివిజన్‌లో ఓపెన్ జిమ్, సీసీ రోడ్ల ప్రారంభం



నిర్మల్ హృదయ్ స్కూల్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం ఎడ్యుకేషన్/ రఘునాథపాలెం, అక్టోబర్ 1 :బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే అభివృద్ధికి తోడ్పాటు అందించినట్లేనని రాష్ట్ర రవాణా శాఖ మంతిర పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం నుంచి రెండు దఫాలుగా గెలిచిన తాను.. నియోజకవర్గాన్ని అద్భుతంగా తీర్చిదిద్దానని అన్నారు. మరింత అభివృద్ధి కోసం తనను హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఖమ్మంలోని నిర్మల్ హృదయ్ పాఠశాలలో ప్రైవేట్ స్కూళ్ల యజమానులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధిలో గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాలతో పోటీ పడుతున్నామని, ఆ స్థాయిలో నిధులు తెచ్చుకోగలిగామని అన్నారు. సీఎం కేసీఆర్ లాంటి లెజెండరీ ఉద్యమ నేత, ముఖ్యమంత్రి క్యాబినెట్‌లో తాను మంత్రిగా ఉండడం తన పూర్వజన్మ సుకృతమని అన్నారు. తాను తొలి సారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు ఏమీ లేని ఖమ్మాన్ని ఇక్కడి ప్రజలు తన చేతిలో పెట్టారని గుర్తుచేశారు. ఇప్పుడు అదే ఖమ్మాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది ప్రజల ముంగిట ఉంచానని అన్నారు. వివిధ విద్యాసంస్థల యజమానులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు వంగా సాంబశివారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవి భారత్‌రెడ్డి, ఆర్జేసీ కృష్ణ, బచ్చు విజయ్‌కుమార్, దోరేపల్లి శ్వేత, శ్రీవిద్యానాగరాజు, బత్తుల మురళి, గొల్లపూడి రాంప్రసాద్, బేబీ మూన్ వీరన్న, శ్రీవాణి రాంచందర్, గీతాంజలి అప్పారావు, న్యూవిజన్ ప్రసాద్, టైనిటాట్స్ భాస్కర్, విన్‌ఫీల్డ్ కిశోర్, ఎస్‌వీఎం సత్యనారాయణ, ఆర్‌వీఎస్ యాదవ్, సందీప్ ,సంపత్, శ్రీనివాస్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**మంత్రి అజయ్‌కుమార్‌కు ట్రస్మా మద్దతు..**

బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు తెలంగాణ రాష్ట్ర స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (ట్రస్మా) ఖమ్మం జిల్లా కమిటీ పూర్తి మద్దతు తెలిపింది. నిర్మల్‌హృదయ్ ఆత్మీయ సమ్మేళనంలో ప్రైవేట్ విద్యాసంస్థల యజమానులు మాట్లాడుతూ.. అజయ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత తమపై కూడా ఉందని అన్నారు.

**మళ్లీ గెలిపించండి.. సమగ్రాభివృద్ధిని సాధిస్తా..**

మరోమారు తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఖమ్మం సమగ్రాభివృద్ధిని సాధిస్తానని మంత్రి అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం 18వ డివిజన్ శ్రీరాంహిల్స్‌లో కార్పొరేషన్ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, సీసీ రోడ్లను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాం హిల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఒకప్పుడు నగరానికి సుదూరంగా ఉన్న హౌసింగ్ బోర్డు కాలనీ నేడు నగరానికి నడిబొడ్డుగా మారిందని అన్నారు. ఇందుకు నగ రం విస్తరించడంతోపాటు జరిగిన అభివృద్ధి పనులే ప్రత్యక్ష నిదర్శనమని గుర్తుచేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పునుకొల్లు నీరజ, మందడపు లక్ష్మీ మనోహర్, కమర్తపు మురళి, మేడారపు వెంకటేశ్వర్లు, చిన్ని కృష్ణారావు, ఆదర్శ్ సురభి, రంజిత్, గంటా వెంకట్రావు, కాటా సత్యనారాయణ, కమర్తపు సరిత, బొమ్మా రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, నగరంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి అజయ్.. మొత్తం రూ.1.47 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

# ఆరు నూరైనా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే

- కాంగ్రెస్ 6 గ్యారంటీలు ప్రజలను బురిడీ కొట్టించడానికే
- సంక్షేమ పథకాలే కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేస్తాయి
- రాష్ట్రంలో ప్రభుత్వ ఫలాలు అందని కుటుంబం లేదు
- కలిసి కట్టుగా పనిచేస్తే జిల్లాల్లో పదికి పది గెలుస్తాం
- ఎంపీ నామా, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే రాములు నాయక్



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంపీ నామా పక్కన ఎమ్మెల్యే రాములునాయక్, బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్

కారేపల్లి, అక్టోబర్ 1: ఆరు నూరైనా తెలంగాణ రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీయేనని బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నాయకుడు, ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరు గ్యారెంటీలని చెప్పుకుంటూ గ్రామాల్లో తిరుగుతూ ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించి మూడో సారి కేసీఆర్‌ను సీఎంగా చేస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఫలాలు అందని కుటుంబం లేదని గుర్తు చేశారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లను పరుగెట్టిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థులందరినీ భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షుడు తాతా మధు మాట్లాడుతూ.. మదన్‌లాల్‌ను వైరా బీఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ఖరారు చేస్తూ దేవదూతగా పంపిచారన్నారు. పార్టీ ఆదేశాలను మనం గౌరవించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. వైరాలో మదన్‌లాల్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకుగా ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అంటే తన కెంతో ఇష్టమని, ఆయన ఆదేశాలను శిరసావహించి తూచా తప్పకుండా పాటించి పార్టీ గెలుపుకోసం కృషి చేస్తానన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు మదన్‌లాల్‌తో కలిసి పనిచేస్తానని స్పష్టం చేశారు. మదన్‌లాల్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ టికెట్‌ను నాకు కేటాయించిన వెంటనే రాములు నాయక్‌ను నీ ఆశీస్సులు నాకు కావాలని అడగగానే చిరునవ్వుతో సాదరంగా, సానుకూలంగా స్పందించారన్నారు. ముందుగా కారేపల్లి చేరుకున్న ప్రజాప్రతినిధులకు మండల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారీ ర్యాలీగా సభావేదిక వద్దకు చేరుకున్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, నాయకులు తోటకూరి పిచ్చయ్య, రావూరి శ్రీనివాసరావు, ముత్యాల సత్యనారాయణ, హన్మకొండ రమేశ్, ఉన్నం వీరేందర్, నర్సింగ్ శ్రీనివాసరావు, బత్తుల శ్రీను, అడ్డగోడ ఐలయ్య, షేక్ గౌస్, అజ్మీర వీరన్న, దుగ్గినేని శ్రీనివాసరావు, ధరావత్ మంగీలాల్, తోటకూరి రాంబాబు, పాండ్యానాయక్, జడల వెంకటేశ్వర్లు, వసంత, బాగం నాగేశ్వరరావుతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

- పార్టీలో చేరిన వారికి అండగా ఉంటాం
- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- నకిరిపేటలో 100 కుటుంబాలు చేరిక
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన విప్



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ రేగా

బూర్గంపహాడ్, అక్టోబర్ 1 : అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆదివారం బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురంలో నకిరిపేట కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 100 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారందరికీ రేగా కాంతారావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బీఆర్ఎస్‌లో చేరడం శుభపరిణామమన్నారు. సంక్షేమ పథకాలన్నీ సజావుగా అందాలంటే మరోసారి సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలోపేతం చేయాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ మైనార్టీల సంక్షేమం కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారని అన్నారు. ప్రజలు కేసీఆర్‌ను మరోసారి ఆదరించి మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, ఉపసర్పంచ్ బోళ్ల వెంకన్న, నాయకుడు కామిరెడ్డి రామకొండారెడ్డి, సాయిబాబా, బాలాజీ, కొనకంచి శ్రీను, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# మీ బిడ్డగా చెప్పిన మాటను నిలబెట్టుకుంటా...

- మాటలు చెప్పేవారిని నమ్మకండి
- పాలేరులో వార్ వన్‌సైడే.. ఎలక్షన్ వన్‌సైడే
- ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి
- నేలకొండపల్లిలో పలు అభివృద్ధి పనుల ప్రారంభం



సొసైటీ గిడ్డంగిని ప్రారంభిస్తున్న ఎమ్మెలే కందాళ ఉపేందర్‌రెడ్డి

నేలకొండపల్లి, అక్టోబర్ 1 : ఎవరు వచ్చినా మనకు ఏమీ ఇబ్బందిలేదని.. వచ్చిన వాళ్లు మాటలు చెబుతారు మళ్లీ కనపడరు.. పాలేరు నియోజకవర్గంలో మీ బిడ్డగా చెప్పిన మాట నిలబెట్టుకుంటాను.. వార్ వన్‌సైడే.. ఎలక్షన్ వన్‌సైడేనని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పైనంపల్లిలో రూ.32.20 లక్షలతో గిడ్డంగి, రైతుసేవా కేంద్రం, రామచంద్రాపురం రూ.5 లక్షలతో రైతు సేవాకేంద్రం, సుర్ధేపల్లి రూ.21 లక్షలతో గిడ్డంగి, నాచేపల్లిలో రూ.64 లక్షలతో గిడ్డంగి, సొసైటీ కార్యాలయాలను నూతనంగా నిర్మించారు. ఆయా గ్రామాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావుతో కలిసి ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళ మాట్లాడుతూ రైతుల సౌలభ్యం కోసం ఎరువుల నిల్వ కోసం గిడ్డంగులను నిర్మించడం జరుగుతుందన్నారు. మండలంలోని రామచంద్రాపురం, సుర్ధేపల్లి, నాచేపల్లి, మంగాపురంతండా, గువ్వలగూడెం గ్రామాల్లో నిర్మించిన చర్చిలు, ఆలయాలకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి విరాళాలు అందజేశారు. మంగాపురంతండాలో మహిళలతో కలిసి నృత్యం చేశారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.6.82 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, ఏఎంసీ చైర్మన్ నంబూరి శాంత, సీడీసీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, మండల రైతుబంధు సమితి మండల కన్వీనర్ శాకమూరి సతీశ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గండు సతీశ్, సర్పంచులు రాయపూడి నవీన్, తోళ్ల వెంకటేశ్వర్లు, మందడి రాజేష్, భూక్యా సుధాకర్, సొసైటీ చైర్మన్లు గూడవల్లి రాంబ్రహ్మం, తన్నీరు సత్యనారాయణ, ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మి, నాయకులు వంగవేటి నాగేశ్వరరావు, నంబూరి సత్యనారాయణ, అనగాని నర్సింహారావు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో పలు కుటుంబాలు చేరిక..**

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు చూసి పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సమక్షంలో గులాబీ కండువాను కప్పుకున్నారు. రాయగూడెం గ్రామానికి చెందిన సూరేపల్లి ప్రేమ్‌కుమార్, మరో 16 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే కండువాను కప్పి ఆహ్వానించారు. కోరట్లగూడెం సుమారు 76 కుటుంబాలకు ఎమ్మెల్యే కండువాకప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య, ఏఎంసీ చైర్మన్ నంబూరి శాంత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, డీసీఎంఎస్ చైర్మన్ నాగుబండి శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, డేగల మమత, బచ్చలకూరి శ్రీను, మంకెనపల్లి రాము, పల్లపాటి ధనుంజయ్, మారుతి కామేశ్, గోపినాథ్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616